www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు :
☎ 82474 67562
Email Id : nagaranijam@gmail.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక



| సంపుటి : 14 | సంచిక : 70 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 2,మంగళవారం,జూన్, 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 70 | Rangareddy | Editor : Aela.Purushotham | 2,Tuesday,June,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# రైతులు అధైర్యపడొద్దు.. ప్రతి గింజా కొంటాం : ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల వద్ద ఉన్న ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, తడిసిన ధాన్యానికీ కనీస మద్దతు ధర అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన సహకారం తెలంగాణకు అందడం లేదని పేర్కొన్నారు.**


కాగజ్‌నగర్, 2 జూన్ (నగర నిజం) : తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని ఆరోపించారు. ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జూన్ 15 తర్వాత తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టు పూర్తయితే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న ప్రధానమంత్రి సూచనలను మహారాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటికే 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, మొత్తం 75 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. మొక్కజొన్న, జొన్నలు, పొద్దుతిరుగుడు పంటలను కూడా కేంద్రం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతులు అనాథలు కాదని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆదివాసీ గూడాల్లో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా 21 వేల ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. గూడాల్లో ఒక్క గుడిసె కూడా లేకుండా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. వచ్చే సెప్టెంబర్ 17, 2026 నాటికి మరో లక్ష ఇండ్లలో గృహప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, ధనసరి అనసూయ సీతక్క, డాక్టర్ వివేక్ వెంకటస్వామితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.







ఆదివాసీల జీవితాలలో కూడు,- గుడ్డ,- గూడు అందించి వారి జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వ్యవసాయ సాగుకు నీరు అందించడం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిం చడం, అర్హులైన పోడురైతులకు పోడు భూ ముల పట్టాలు అందించడంతోపాటు మా ర్మూల ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆదివాసిగూడాల్లో ఇంది రమ్మ ఇండ్లు నిర్మించి అర్హులకు అందించడం సంతోషంగా ఉందని, లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనిపిస్తున్నదని తెలిపారు.



**ఆదిలాబాద్ గూడాల్లో గుడిసెలు ఉండొద్దు!**
**తుమ్మిడిహట్టి కోసం ఎవరినైనా ఎదుర్కొంటా**
**రైతుల కోసం వెనక్కి తగ్గేదే లేదు**
**ధాన్యం కొనుగోళ్లపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకోవాలి**
**లేదంటే జూన్ 15 తర్వాత కార్యాచరణ**
**తడిసిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**
**ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి**
**తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై మహారాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రైతుల ఆవేదన ఉప్పెనగా మారుతుంది.**
**-రేవంత్‌రెడ్డి**

పోలవరం కోసం ఏడు మండలాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రైతుల కోసం అవసరమైన భూమిని ఇప్పించలేదా?. రైతుల ప్రయోజనాల కోసం ఎవరినైనా ప్రశ్నిస్తాను. ప్రధాని మోదీ అయినా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అయినా ఐ డోంట్ కేర్. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మా ణం, రైతుల ప్రయోజనాలు, ఆదివాసీల సంక్షేమం విషయంలో ఎవరినీ లెక్కచేయబోనని.. 'ఐ డోంట్ కేర్' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు సాగునీరు అందించడం, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద నిర్వహించిన 'ప్రజాపాలన ప్రగతి బాట' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోరాటాల పురిటిగడ్డ అని, జల్-జంగల్-జమీన్ నినాదంతో అమరవీరుడు కుమ్రం భీం చేసిన పోరాటం దేశానికి ఆదర్శంగా నిలిచిందని సీఎం అన్నారు. అమరవీరుల సాక్షిగా ఆదివాసీల సంక్షేమం, ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశా రు. ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం ద్వారా అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతి గిరిజన గూడెంలో పక్కా ఇళ్లు నిర్మించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్న రేవంత్‌రెడ్డి.. గుడిసెలు లేని ఆదిలాబాద్‌ను చూడడమే తమ లక్ష్యమన్నారు.

## రెండో విడతలో 2.50 లక్షల ఇండ్లు

పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమ లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటా యించడంతో పాటు ఐటీడీఏ ప్రాంతాలకు అదనంగా 21 వేల ఇండ్లు మంజూరుచేసినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 1.20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించామని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు.

సెప్టెంబర్ 17 నాటికి మరో లక్ష ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు సీఎం వెల్లడించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేస్తామని, అర్హులైన ఆదివాసీలందరికీ ఇండ్లు అందించే వరకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. గూడాల్లో పర్యటించి గుడిసెలను గుర్తించి అర్హుల జాబితాలను సిద్ధంచేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు.

## కాళేశ్వరంతో ఆదిలాబాద్‌కు ప్రయోజనం దక్కలేదు

తుమ్మిడిహట్టి ప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఆదిలాబాద్ జిల్లాకు ఆశించిన ప్రయోజనం దక్కలేదని సీఎం విమర్శించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు ద్వారా రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ సంకల్ప మని తెలిపారు. ఇందుకోసం మహారాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాసినా స్పందన రాలేదని పేర్కొన్నారు. తెలంగాణ రైతుల అవసరాలను గుర్తించి మహారాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు.

మహారాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రైతుల ఆవేదన ఉప్పెనలా మారుతుందని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తెలంగాణ రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. 'పోలవరం కోసం ఏడు మండలాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రైతుల కోసం అవసరమైన భూ మిని ఇప్పించలేదా?' అని ఆయన ప్రశ్నించారు. రైతుల ప్రయోజనాల కోసం అవసర మైతే ఎవరినైనా ప్రశ్నిస్తానని, మోదీ అయి నా, కిషన్‌రెడ్డి అయినా లెక్కచేయనని సీఎం అన్నారు. తనకు రైతుల ప్రయోజనాలే ము ఖ్యమన్నారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం ఎంత దూరమైనా వెళ్తామని స్పష్టం చేశారు.

## కేంద్రం ముందుకు రావడం లేదు

ధాన్యం కొనుగోలు అంశంపై కూడా కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని సీఎం విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం 65 లక్షల క్వింటాళ్లకు పైగా ధాన్యాన్ని సేకరించినప్పటికీ, కేంద్రం కొనుగోలు ప్రక్రియలో ముందుకు రావడం లేదని ఆరోపించారు. కనీస మద్దతు ధర ప్రకటించిన కేంద్రం కొనుగోలు బాధ్యత నుంచి తప్పించుకోకూడదన్నారు. కిషన్‌రెడ్డి కేంద్రంతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ విషయంలో స్పందన లేకపోతే జూన్ 15 తర్వాత కార్యాచరణ ప్రకటిస్తామని సీఎం హెచ్చరించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని సూచించారు. తడిసిన ధాన్యం తో సహా ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేకానంద, సీతక్క, ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్‌బాబు, ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ హరిత, ఎస్పీలు నితికా పంత్, అఖిల్ మహాజన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కష్టాలు తీర్చుతున్న ప్రభుత్వం: పొంగులేటి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదవాడి కష్టాలు తీర్చేం దుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి వెయ్యి ఇండ్లు కేటాయించి ప్రతి ఆదివాసి గ్రామం, గూడాలలో అర్హులకు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లక్ష 20 వేల ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందని, ఇండ్ల కేటాయింపులో ఎలాంటి బేధాలు లేకుండా అర్హులైన నిరుపేదలకు కేటాయించి వారి ఆత్మ గౌరవాన్ని కాపాడతామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న ఇండ్లను గుర్తించి పూర్తిచేసే విధంగా 2వ విడత ఇందిరమ్మ ఇండ్లపథకంలో ఇంటి నిర్మాణ పరిస్థి తిని బట్టి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేదవాడి భద్రత-భరోసా ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

## వాగ్దానాలు నెరవేర్చేందుకు కృషి: జూపల్లి కృష్ణారావు

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగా ణను తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితి నిర్వహణ సక్రమంగా చేపడుతూ, వాగ్దానాలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి, గృహజ్యోతి వంటి అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## సొంతింటి కలను నెరవేరుస్తున్నాం: సీతక్క

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, పేద ప్రజల అవసరాలు తీరుస్తూ సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.



# కాంగ్రెస్ - బిఆర్ఎస్‌లది 'సుఖ సంసారం

- ఒకరినొకరు కాపాడుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారు
- మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆగ్రహం




**హైద్రాబాద్ జూన్ 1:** తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్లు దోచుకున్న బిఆర్ఎస్, ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీలు తెర వెనుక ఒకరికొకరు సహకరించుకుంటూ "సుఖ సంసారం" సాగిస్తున్నాయని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**బెయిల్ పార్టీగా కాంగ్రెస్:**
దేశంలో జాతీయ పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ ఉనికి కోల్పోతోంది. ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ (సోనియా గాంధీ), లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు (రాహుల్ గాంధీ) ఇద్దరూ బెయిల్ మీద ఉన్నారు. ఆ పార్టీలో అనేక మంది నాయకులు జైలుకు వెళ్లి వచ్చినవారే.

**కాంగ్రెస్ - బిఆర్ఎస్‌ల డూప్ ఫైట్:**
తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయి. గతంలో ఫిరాయింపుల సమయంలో బిఆర్ఎస్ కి కాంగ్రెస్ సహకరిస్తే, ఇప్పుడు కాంగ్రెస్ కి బిఆర్ఎస్ సహకరిస్తోంది. ఒకరినొకరు కాపాడుకుంటూ, పైకి మాత్రం కొట్టుకుంటున్నట్టు నటిస్తూ కాలయాపన చేస్తున్నారు. నాటి ఓటుకు నోటు కేసు నుండి నేటి వరకు రాహుల్ గాంధీ అండతోనే ఇరు పార్టీలు కలిసి సంసారం చేస్తున్నాయిని ఎద్దేవా చేశారు.కుటుంబమంతా అవినీతి ఊబిలో బిఆర్ఎస్ అధినేత (కెసిఆర్) పై అవినీతి ఆరోపణలు వచ్చి, నోటీసులు అందితే విచారణకు వెళ్లకుండా కోర్టుల ద్వారా రక్షణ కవచం పొందేందుకు ప్రయత్నించారు. తండ్రి బాటలోనే కొడుకు (కెటిఆర్) కూడా ఫార్ములా-ఇ రేస్, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, జొన్నవాడ అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ, మియాపూర్ భూములు, ఎంసెట్ పేపర్ లీకేజీ వంటి అంశాల్లో అదే పంథా అనుసరిస్తున్నారు.

**జైళ్లు, నోటీసులు, కోర్టులు:**
లిక్కర్ స్కామ్ లో కూరుకుపోయి బిఆర్ఎస్ కవిత జైలుకు వెళ్లి వచ్చి విచారణ ఎదుర్కొంటున్నారు. మరోవైపు మేనల్లుడు (హరీష్ రావు) ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై నోటీసులు అందుకొని కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. కాళేశ్వరం విషయంలో సిఎజి (జూ+) లాంటి రాజ్యాంగ సంస్థలు తప్పులు పట్టినా వీరికి చలనం లేదు.నైతికత లేని రాజీనామాలు: గతంలో ఎల్ఆర్ఎస్ వ్యవహారం, కుక్కల కాటుకు చిన్నారులు బలి కావడం, భవనాలు కూలిపోవడం వంటి ఘటనలపై కోర్టులు మొట్టికాయలు వేసినా, సుమోటోగా స్వీకరించినా నాటి పురపాలక శాఖ మంత్రులుగా ఉన్న తండ్రీకొడుకులు కనీసం రాజీనామా చేయలేదు. అలాంటి వారు ఈరోజు బిజెపికి నీతులు చెప్పడం హాస్యాస్పదం.

**అరాచక పాలన:**
కేవలం అవినీతి మాత్రమే కాదు.. న్యాయవాదుల హత్యల వెనుక, ఖమ్మంలో స్వంత పార్టీ మహిళా నాయకురాలిపై లైంగిక వేధింపుల వెనుక బిఆర్ఎస్ నాయకుల హస్తం ఉందన్న వార్తలు వచ్చాయి. మహబూబాబాద్‌లో మహిళా అధికారులను సైతం నాటి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేధించిన చరిత్ర ఉంది.కరిగిపోయిన రాష్ట్ర ఆస్తులు - పెరిగిన కుటుంబ ఆస్తులు: 2009 అఫిడవిట్‌లో కెటిఆర్ చూపించిన పదుల కోట్ల ఆస్తి, ఈరోజు వందల కోట్లకు ఎలా పడగలెత్తింది? ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి, ప్రభుత్వ ఆస్తులను కరిగించేసి.. ఈ తండ్రి, కొడుకు, కూతురు, మేనల్లుడు మాత్రం వందల కోట్లు వెనకేసుకున్నారు.ఒక్కొక్క కుంభకోణం, ఒక్కొక్క నోటీసు నుండి ఈ కుటుంబం తప్పించుకోలేదు. కాంగ్రెస్‌కు 'బి-టీమ్'గా మారి ఎంత సుఖ సంసారం చేసినా, తెలంగాణ ప్రజలను పిచ్చోళ్లను చేయాలని చూస్తే భారతీయ జనతా పార్టీ ఊరుకోదు. వీరి అక్రమాలను, తెరవెనుక సంసారాన్ని బిజెపి ఖచ్చితంగా బట్టబయలు చేస్తుందని, వీరంతాయూ త్వరలోనే చువ్వలు లెక్కబెట్టడం ఖాయమని ప్రభాకర్ గారు హెచ్చరించారు.

## రైలు ఢీకొని ఇద్దరు బాలికలు మృతి

- నందిగామ గ్రామ సమీపంలో విషాద ఘటన



**రంగారెడ్డి జిల్లా జూన్ 1:** రంగారెడ్డి జిల్లా నందిగామ గ్రామ సమీపంలో రైలు ఢీకొని ఇద్దరు బాలికలు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది షాద్‌నగర్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రీతి (22), చున్మాన్ కుమారి (15) నంది గామ గ్రామంలోని అయ్యప్ప ఆలయ పరిసరాల్లో నివసిస్తున్నారు కట్టెల కోసం వెళ్లిన వీరు రైల్వే పట్టాలు దాటుతున్న సమయంలో హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న ఆంధ్ర ఎక్స్‌ప్రెస్ డౌన్ లైన్‌లో, అదేవిధంగా అప్ లైన్‌లో వస్తున్న గూడ్స్ రైలు ఒకేసారి సమీపించడంతో ప్రమాదానికి గురయ్యారు లోకో పైలట్ కె. శ్రీనివాస్ సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న షాద్‌నగర్ రైల్వే పోలీసులు, 108 అంబులెన్స్ సహాయంతో ఇద్దరినీ షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అయితే అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు లోకో పైలట్ కె. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గుంతల రహదారితో ప్రజలకు నరకయాతన..

- ఈఈకి కౌన్సిలర్ల వినతి



**మేడ్చల్, జూన్ 1 (నగర నిజం):** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని నూతన్ కల్ గ్రామం నుండి కానుకుంట గ్రామానికి కలిపే పంచాయతీరాజ్ రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలకు నరకయాతనగా మారింది. ఈ రహదారిపై ప్రతిరోజూ రాకపోకలు సాగించే వాహనదారులు, ఉద్యోగస్తులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతల కారణంగా అనేక వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొంటున్నారు.ప్రజల సమస్యలను గుర్తించిన ఎల్లంపేట మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ సద్ది సురేష్ రెడ్డి, 21వ వార్డు కౌన్సిలర్ చిన్నోళ్ల భాస్కర్ జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్ ని కలిసి వినతిపత్రంసమర్పించారు. రహదారి దుస్థితిని ఆయన దృష్టికి తీసుకెళ్లి వెంటనే అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.వినతిపై స్పందించిన ఈఈ చంద్రశేఖర్, సమస్యను పరిశీలించి ఏఎంఆర్ ప్రాజెక్టు ద్వారా రహదారి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రహదారి పనులు త్వరగా ప్రారంభించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవం





**మేడిపల్లి :1జూన్ (నగర నిజం ):** పీర్జాదిగూడలో నిర్వహించిన బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ,బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయి. యువత మన ఆచారాలను, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది. భక్తులందరికీ బీరప్ప స్వామి ఆశీస్సులు లభించి సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో అటవీ శాఖ ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం"




**మేడ్చల్, జూన్ 1 (నగరనిజం):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి 12 వరకు అటవీ సంరక్షణ, వన్యప్రాణి పరిరక్షణ అవగాహన కార్యక్రమాలు, మొక్కల నాటకం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాల ప్రారంభంలో భాగంగా సోమవారం జిల్లాలోని అన్ని అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. పర్యావరణం, వన్యప్రాణులపై ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పార్కులను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.నారేపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లోని భాగ్యనగర్ నందనవనం పార్క్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి ఎం. వేణు మాధవ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ ఫారెస్ట్ పార్కులను ప్లాస్టిక్ రహితంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 43 అటవీ బ్లాకుల్లో 8,360 హెక్టార్ల అటవీ విస్తీర్ణం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రానున్న రోజుల్లో మొక్కల నాటకం, పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు కొనసాగనున్నాయని అటవీ శాఖ వెల్లడించింది. పర్యావరణ, వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరింది.

## సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంది

- పులిమామిడిలో నూతన ఇందిరమ్మ గృహప్రవేశాలు చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్



**మహేశ్వరం జూన్ 01, (నగరనిజం) :** పేదలకు సొంతింటికల నెరవేరుస్తుందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనతేనని మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ పేర్కొన్నారు. కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఇందిరమ్మ శేఖర్ కు మంజూరైన ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నిరుపేదలకు నాణ్యమైన సన్న బియ్యంతో పాటు ఇందిరమ్మ గృహాలు ఉచిత కరెంటుతో ఎంతో సంతోషంగా బతుకుతున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాపగల రాములు, మాజీ జడ్పిటిసిలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డ్ మెంబర్ పాపగల మహేష్, బట్టు ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుక్క పాండురంగ రెడ్డి గంగవరం మల్లయ్య, ఆనేగౌని పాండు గౌడ్, యువ నాయకులు రేవెల్ల సాయి, బట్టు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## 7వ ప్రపంచ సాహిత్య తెలుగు

- మహాసభలకు సుతారపు వెంకట నారాయణకు ఆహ్వానం



**హైదరాబాద్ జూన్ 1 :** చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో, అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు తెలంగాణ కవుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుతారపు వెంకట నారాయణ కు ఆహ్వానం అందింది. ఈ మహాసభలు 2026 జూన్ 6 మరియు 7 తేదీలలో (శనివారం, ఆదివారం) రాజమహేంద్రవరం నగరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా అత్యంత వైభవంగా నిర్వహించబడనున్నాయి.చైతన్య సారస్వత పరిషత్ అధ్యక్షులు, కిమ్స్ మరియు గ్లోబల్ యూనివర్సిటీ అధినేత కె.వి.వి సత్యనారాయణ రాజుగారు (శ్రీ చైతన్యరాజు) సౌజన్యంతో, అక్షర తపస్వి, సాహిత్య భూషణ్, నిరంతర సాహితీ యోధుడు, కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్ సారథ్యంలో ఈ మహాసభలు జరగనున్నాయి.ఈ సందర్భంగా సుతారపు వెంకట నారాయణ మాట్లాడుతూ తెలుగు కేవలం ఒక భాష మాత్రమే కాదు. అది ఒక జాతి సంస్కృతికి చిరునామా, చరిత్రకు గర్వకారణం. భావాలకు, భాషకు, భవిష్యత్తుకు వెలుగునిచ్చే అక్షర దీప్తి తెలుగు. అలాంటి తెలుగు వైభవాన్ని ప్రపంచ వ్యాప్తంగా మరింత ప్రతిష్టాత్మకంగా చాటిచెప్పాలనే మహత్తర సంకల్పంతో ఈ మహాసభలు నిర్వహించబడుతున్నాయి. శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ, సాంస్కృతిక క్రతువులో భాగంగా తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగుసంస్కృతి, తెలుగు సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది కార్యక్రమాలు చేస్తున్న సంగతి విధితమే మహాసంగమంగా నిలిచే ఈ మహాసభలకు దేశ విదేశాల నుండి ప్రముఖ కవులు, రచయితలు, సాహితీవేత్తలు, కళాకారులు, భాషాభిమానులు పాల్గొననున్నారు. సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచే విధంగా ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరగనుందన్నారు.

## దశాబ్ద కాలంలో ఒక్క ఇంటిని కూడ నిర్మించని బిఆర్ఎస్

- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదోడికి కూడు గూడు
- కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి





**మహేశ్వరం జూన్ 01, (నగరనిజం) :** ఇందిరమ్మ రాజ్యంలోనే రాష్ట్రంలో పేదోడికి కూడు గూడు కలుగుతుందని మహేశ్వరం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు చిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని మహేశ్వరం సుబాన్ పూర్ మాణిక్యమ్మ గూడా, చిన్న తుప్పర, తదితర గ్రామాలలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో కలిసి నూతన గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశబ్ధా కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా నిర్మించని బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో దేవ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు.

## ' జిల్లా నూతన డీఈఓ వెంకటేశ్వర్లుకు సత్కారం '



**ఇబ్రహీంపట్నం, జూన్ 1 ( నగరనిజం ) :** వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు త్వరలో ప్రారంభమవుతున్న తరుణంలో కనీస సౌకర్యాలు కల్పించడం కొరకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్టీయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుట్టపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా నూతన డీఈఓగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లను ఎస్టీయూ రంగారెడ్డి జిల్లా పక్షాన సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన డీఈఓకు సంఘ పక్షాన పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని వారు కోరారు. ప్రధానోపాధ్యాయుల సేవా పుస్తకాలు డిజిటలైజ్ అవుతున్నందున అన్ని ఎంట్రీలు పూర్తి చేయాలని వారు కోరారు. ఉపాధ్యాయుల సేవపుస్తకాలలో నమోదులు పూర్తి చేయడానికి ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని డీఈఓని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి, రాష్ట్ర నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రావు, మండల నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్, భాస్కర్, మహేష్ పాండు, లింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

- బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూన్ 1 ( నగరనిజం ) :** ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి అన్నారు. సోమవారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలన్నారు. మంచిగా ఉన్నతంగా చదివి వృద్ధిలోకి రావాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. డ్రగ్స్ అంతమే బీఆర్ఆర్ ఫౌండేషన్ యొక్క లక్ష్యమని అన్నారు. ప్రజలకు సేవా చేయాడమే తమ లక్ష్యమని అన్నారు. గ్రామంలో నీటి సమస్య ఉందని తెలిసినా వెంటనే వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కాగా బీఆర్ఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవల పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభ కుమార్, ఉపసర్పంచ్ రాజు, వార్డు సభ్యులు పద్మ ఐలయ్య, ఫౌండేషన్ సభ్యులు పున్నం రాము, మహమ్మద్ సద్దాం, ఆశ్వల బాలరాజ్, సాయి గౌడ్, భాను గౌడ్, డ్వాక్రా సంఘాల వీ ఓ లు రుద్ర, అనితా, స్రవంతి, ప్రమీల, జ్యోతి, సంతోష, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర



అధ్యక్షులు కౌలే జగన్నాధం ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల కమీషన్ చైర్మన్ అయిన శ్రీ గోపిశెట్టి నిరంజన్ ని మరియు ఇతర కమిషన్ అధికారులను ఖైరతాబాద్ లోని వారి ఆఫీసులో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల జేసిన కులగణన సర్వే రిపోర్టులో పంచ వృత్తులైనవడ్రంగి, స్వర్ణకార, కమ్మర, కంచరి మరియు శిల్పుల జనాభాను విడి విడిగా కాకుండా ఏకీకృతంచేసి విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ అని ఒకే కులం క్రింద పరిగణించవలెనని మరియు జనాభా దామాషా ప్రకారంగా అన్ని రకాల రిజర్వేషన్ లు కల్పించాలని మనవి చేస్తూ విజ్ఞాపన పత్రము అందజేయడం జరిగినది .దానికి ఆయన సానుకూలంగా స్పందించిన బిసి కమిషన్ చెర్మెన్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి హాజరైన , పడాల సతీష్ చారి అధికార ప్రతినిధి, కనపర్తి లక్ష్మణ్ చారి గౌరవ సలహాదారు, కాసోజు శ్రీనివాస్ చారి ఉపాధ్యక్షులు, కస్తోజు శ్రావణి మహిళా అధికార ప్రతినిధి , మూట కోడూరు పద్మశ్రీ అధ్యక్షులు కల్చరల్ కమిటీ మరియు కె లోకనాథం జుజ మెంబర్ తదితరులు పాల్గొన్నారు .

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి



**మహేశ్వరం జూన్ 01 (నగరనిజం) :** నేడు (మంగళవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి దెబ్బడగూడ లెవెన్ కె.వి, అలాగే మకాన్ ఫీడర్ పరిధిలలో చెట్ల కొమ్మల తొలగించడం కోసం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అలాగే మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- జోగిపేట్ ప్రాంతీయ ఆసుపత్రి, తలేల్మ, నేరేడిగుంట ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి





**నగర నిజం జూన్ 1 :** సంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సోమవారం జోగిపేట్ ప్రాంతీయ ఆసుపత్రి, తలేల్మ మరియు నేరేడిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అనే విషయాన్ని హాజరు పట్టికలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రాల్లోని వివిధ విభాగాల పనితీరును పరిశీలించి, అందుతున్న వైద్య సేవలపై వివరాలు సేకరించారు. ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను తనిఖీ చేసిన ఆమె, గడువు ముగిసిన మందులు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందించాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డా. కె. లలితాదేవి ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా సేవలు అందించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బిసికమీషన్ చైర్మన్ ను కలిసిన అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ



**హైద్రాబాద్ జూన్ 1;** అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాధం ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల కమీషన్ చైర్మన్ అయిన గోపిశెట్టి నిరంజన్ ని మరియు ఇతర కమిషన్ అధికారులను ఖైరతాబాద్ లోని వారి ఆఫీసులో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల జేసిన కులగణన సర్వే రిపోర్టులో పంచ వృత్తులైనవడ్రంగి, స్వర్ణకార, కమ్మర, కంచరి మరియు శిల్పుల జనాభాను విడి విడిగా కాకుండా ఏకీకృతంచేసి విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ అని ఒకే కులం క్రింద పరిగణించవలెనని మరియు జనాభా దామాషా ప్రకారంగా అన్ని రకాల రిజర్వేషన్ లు కల్పించాలని మనవి చేస్తూ విజ్ఞాపన పత్రము అందజేయడం జరిగినది .దానికి ఆయన సానుకూలంగా స్పందించిన బిసి కమిషన్ చెర్మెన్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి హాజరైన , పడాల సతీష్ చారి అధికార ప్రతినిధి, కనపర్తి లక్ష్మణ్ చారి గౌరవ సలహాదారు, కాసోజు శ్రీనివాస్ చారి ఉపాధ్యక్షులు, కస్తోజు శ్రావణి మహిళా అధికార ప్రతినిధి , మూట కోడూరు పద్మశ్రీ అధ్యక్షులు కల్చరల్ కమిటీ మరియు కె లోకనాథం జుజ మెంబర్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నగర నిజం సంగారెడ్డి, జూన్ 01:** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. జిల్లాలో డివిజన్ వారీగా, కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 73 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 38, సంగారెడ్డి డివిజన్‌కు 05, ఆందోల్ డివిజన్‌కు 01, నారాయణఖేడ్ డివిజన్‌కు 9, జహీరాబాద్ డివిజన్‌కు 20 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పోటీల్లో మెరిసిన సంగారెడ్డి మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారులు..


- అభినందించిన ఎమ్మెల్యే జీఎంఆర్..



**నగర నిజం జూన్ 01** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నేటి తరం యువతకు స్ఫూర్తిని అందించేలా అంతర్జాతీయ పోటీల్లో సంగారెడ్డి జిల్లాకు చెందిన మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన అందించి.. భారతదేశ గొప్పతనాన్ని అంతర్జాతీయ వేదికపై గర్వపడేలా చేయడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ ప్యాట్రాన్ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత నెల 23, 24వ తేదీలలో శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఇంటర్నేషనల్ మీట్ లో భారత దేశం తరపున సంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కు చెందిన 14 మంది క్రీడాకారులు (35 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు) వివిధ క్రీడా పోటీలలో పాల్గొన్నారు. మొత్తం 52 పతకాలు సాధించగా..వీటిలో బంగారు పతకాలు 27, వెండి పతకాలు 11, కంచు పతకాలు 4 ఉన్నాయి. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే జీఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గత 20 సంవత్సరాలుగా తమ క్రీడా పోటీలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ 80, 90 ఏళ్ల వృద్ధాప్యంలోను అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అభినందించారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని పథకాలు సాధించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఫహీం ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి శామ్యూల్, ఉపాధ్యక్షులు బాలయ్య, నరేందర్ రెడ్డి, భాస్కరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్లోర, సభ్యులు కరుణాకర్ రావు, మల్లయ్య గౌడ్, నిర్మల, అనసూయ, సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన బోధనకు గీతం ప్రోత్సాహం

- ఫిజిక్స్ అధ్యాపకుల శిక్షణ ప్రారంభోత్సవంలో గీతం అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు



**నగర నిజం జూన్ 01** సంగారెడ్డి జిల్లా భౌతికశాస్త్ర ఉపాధ్యాయులను నాణ్యమైన శిక్షణతో ప్రోత్సహించి, ఆ రంగాన్ని అభివృద్ధి చేయాలనే విద్యాపరమైన బాధ్యతగానే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు స్పష్టీకరించారు. అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల వృత్తి వికాస కార్యక్రమం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ (ఐపీఏ) విశాఖపట్నం విభాగం సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, భౌతికశాస్త్ర రంగంలోని ప్రముఖ నిపుణుల నుంచి అధునాతన భావనలు, ఆచరణాత్మక అనువర్తనాలను నేర్చుకోవడానికి లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు రోజుల కార్యక్రమ స్వరూపాన్ని గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా వివరిస్తూ, ఉదయం సైద్ధాంతిక చర్చలు, భోజనానంతరం ఆచరణాత్మక శిక్షణ ఉండేలా ఈ కార్యక్రమాలను రూపొందించామని తెలిపారు. పలువురు విద్యా నిపుణులు తమ జ్ఞానం, అనుభవాలను పంచుకుంటారని చెప్పారు. గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంత రామకృష్ణ మాట్లాడుతూ, భౌతికశాస్త్రం అత్యంత ఆకర్షణీయమైన విషయాలలో ఒకటని, అంతిమ జ్ఞానానికి పునాదిగా అభివర్ణించారు. సైన్స్ ఆర్థిక విజయానికి దారితీయదనే (టెకీల వలె బాగా సంపాదించలేము) సాధారణ అపోహను ప్రస్తావిస్తూ, శాస్త్రీయ జ్ఞానం ద్వారా ఆర్థిక విలువను సృష్టించడంలో పేటెంట్ చట్టాలు, ఆవిష్కరణలు, ఉత్పత్తి అభివృద్ధి యొక్క ప్రాముఖ్యత ఆయన వివరించారు. విద్యార్థులు సైన్స్ విద్యను ఆర్థికంగా అర్థవంతంగా మార్చాల్సిన అవసరాన్ని ఆయన ఉద్ఘాటించారు. అనంతరం, ఇందులో పాల్గొంటున్న వారిలో ఉత్సుకతను రేకెత్తించేందుకు, శాస్త్రీయ ఆవిష్కరణలో ముడిపడి ఉన్న ఆచరణాత్మక సమస్యలు, పారిశ్రామిక అనువర్తనాలు, ఆర్థిక విలువను ప్రదర్శిస్తూ, 'విద్యుదయస్కాంతత్వం: కొన్ని నిజ జీవిత అనువర్తనాలు' అనే అంశంపై ఆయన తొలి సాంకేతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో అందుబాటులో ఉన్న విద్య, పరిశోధనా సౌకర్యాలను డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా పరిచయం చేశారు. ముఖ్యంగా, అంతర్విభాగ పరిశోధనకు కేంద్రంగా పనిచేసే మల్టీడిసిప్లినరీ యూనిట్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ ల్యాబ్స్ ను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గీతం హైదరాబాదు ప్రాంగణంలోని అధునాతన ప్రయోగశాలలను సందర్శించాలని ఈ శిక్షణలో పాల్గొంటున్న వారందరినీ ఆయన ఆహ్వానించారు. ఐఐటీ మద్రాసు భౌతికశాస్త్ర విభాగం నుంచి పదవీ విరమణ చేసిన ఆచార్య నటరాజన్, గీతం విశిష్ట ఆచా ర్యుడు, సెంటర్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ కు చెందిన ప్రొఫెసర్ జి.రవికుమార్ తన అనుభవాన్ని పంచుకున్నారు. మంగళ వారం (రెండవ రోజున) ఐఐఎస్సీ బెంగళూరు భౌతికశాస్త్ర విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ ఆచార్య విభోర్ సింగ్, భాభా అణు పరిశోధనా సంస్థ (బార్క్) పూర్వ శాస్త్రవేత్త జి.ఏ.రామారావు ఉపన్యసించనున్నారు. మరో రెండు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు.

# వివోఏ లను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి





**● సమ్మెకు మద్దతు ప్రకటించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం జూన్ 01, (నగరనిజం) :** వివోఏ లను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపి పరిధిలో పనిచేస్తున్న వివోఏల సమ్మెకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 15 రోజులుగా వివో ఏలు తమ సమస్యలపై చేస్తున్న డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వానికి సూచించారు.వివోఏ లను శాశ్వత ఉద్యోగుల గుర్తించి హెచ్ఆర్ పాలసీని వెంటనే అమలు చేసి గౌరవ వేతనంగా నెలకు 20వేల రూపాయలను ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్, మహేశ్వరం గ్రామపంచాయతీ సర్పంచ్ మునగపాటి నవీన్, పార్టీ సీనియర్ నాయకులు కర్రొల చంద్రయ్య ,పోతర్ల అంబయ్య, స్వర్ణగంటి ఆనందం, ఉపసర్పంచ్ జోరల రమేష్, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ, పి ఎసిఎస్ డైరెక్టర్లు కాలడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, మండల కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ ఆదిల్ అలీ, సుధాకర్ రెడ్డి మహేశ్వరం పట్టణ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు కటికల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన భార్గవ రాముడి కల




**ఇబ్రహీంపట్నం, జూన్ 1 ( నగరనిజం ) :** తారక రాముడితో కలవాలన్న తన చిరకాల వాంఛ నెరవేరిందని ఇంజనీరింగ్ విద్యార్థి భార్గవ రామ్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశాడు. తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రిగా రాష్ట్రాన్ని ఐటిలో మేటిగా నిలబెట్టిన కేటీఆర్ కు తాను బిగ్ ఫ్యాన్ అని, ఎలాగైనా తనను కలవాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్నానని భార్గవ్ తెలిపాడు. ఆదివారం రాత్రి కొంగరకలాన్ శ్లోకా ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి క్యామ మల్లేష్ మనవడి జన్మదిన వేడుకలకు హాజరైన కేటీఆర్ కు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి భార్గవ్ ను పరిచయం చేశాడు. సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఫైనలియర్ చదువుతున్న భార్గవ్ ను ఆత్మీయంగా దగ్గరకు తీసుకున్న కేటీఆర్ అతనితో కరచాలనం చేసి బాగా చదువుకోవాలని సూచించాడు. భవిష్యత్తులో తెలంగాణ ఐటి రంగానికి మరింత మంచిరోజులు వస్తాయని చెప్పాడు. టిఎస్ ఐపాస్, టిఎస్ బీపాస్, టీహబ్, టీవర్క్స్, ఎస్ఆర్డీపీ, ఎస్ఎన్డీపీ లాంటి అనేక అద్భుతాలను ఆవిష్కరించిన కేటీఆర్ కు యూత్ లో ఫ్యాన్ ఫాలోయింగ్ యమ రేంజ్ లో ఉందని భార్గవ్ రామ్ సంతోషంగా చెప్పాడు. కేటీఆర్ మళ్లీ పరిశ్రమలు, ఐటి మంత్రి కావాలని యూత్, స్టూడెంట్స్ బలంగా కోరుకుంటున్నారని భార్గవ్ కేటీఆర్ తో అన్నారు. కేటిఆర్ ను కలిసిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ కృపేష్, ఓయు జెఎసి అధ్యక్షుడు మంద సురేష్, సింగిల్ విండో మాజీ చైర్మన్ చేగూరి భరత్ కుమార్, ముజాకిర్, తదితరులున్నారు.

# ఉద్యోగుల నుండి ఈ హెచ్ ఎస్ చందా వసూలు చేయడం మానుకోవాలి

**● తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లజాయింట్ స్ట్రగుల్ కమిటీ డిమాండ్**

**హైద్రాబాద్ జూన్ 1:** ఈహెచ్ఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల నుండి ఒకటిన్నర శాతం చందా వసూలు చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల స్టేట్ జాయింట్ స్ట్రగుల్ కమిటీ చైర్మన్ తిరుగతం ప్రభాకర్ కన్వీనర్ సయ్యద్ షౌకత్ అలీ, కో- కన్వీనర్లు ఎస్ దేవేందర్, బత్తుల మురళీధర్ గౌడ్, టి హరి కిషన్ తెలిపారు. సోమవారం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ స్ట్రగుల్ కమిటీ సమావేశం రాష్ట్ర సమావేశం కమిటీ చైర్మన్ టి ప్రభాకర్ అధ్యక్షతన హైదరాబాద్లోని రాష్ట్ర కార్యాలయం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని మెజారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్లు ఎవరు కూడా ఈ హెచ్ ఎస్ చందా ఇవ్వడానికి సుముఖంగా లేరని, ఇది నియమ నిబంధనలకు విరుద్ధమని వారు తెలిపారు. కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాన్ని సార్వజనికం చేయడం అసమంజసమని వారు ఆక్షేపించారు. ఈహెచ్ఎస్ పై పూర్తి స్థాయిలో చర్చ లేకుండా కేవలం నాయకులుగా చలామణి అవుతున్న కొందరు వ్యక్తుల సమ్మతి అని చెప్పి, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ వర్గాల మనోభావాలకు విరుద్ధంగా, ఉద్యోగుల వాటాగా ఒకటిన్నర శాతం చందా మినహించడం ప్రభుత్వపరంగా జరిగిన పెద్ద పొరపాటని, దానికి ఉద్యోగ వర్గాల నుండి వ్యక్తమవుతున్న వ్యతిరేకతే నిదర్శనమని వారు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో 2006 సంవత్సరంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాయింట్ స్ట్రగుల్ కమిటీని పునరుద్ధరణ చేయడానికి నిర్ణయం తీసుకున్నామని, త్వరలో భావసారుప్యం గల అన్ని సంఘాలతో చర్చించి, విస్తృత సమావేశం ఏర్పాటు చేసి,



ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక మరియు పెన్షనర్ల మనోభావాలు కనుగుణంగా విస్తృత కార్యవర్గం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. జేఏసీ అంటే ఉద్యోగుల ఆకాంక్షలకు ప్రతిరూపమని, దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జేఏసీలు అంటే కేవలం భజన సంఘాలుగా, పాలాభిషేకాలు చేసే సంస్థలుగా స్వార్థపరులు తయారు చేశారని, ఇది అత్యంత విచారకరమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నప్పటికీ, నేతలుగా చెలామణి అవుతున్న వ్యక్తులు ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేయడంలో ఘోరంగా వైఫల్యం చెందడం వల్లనే, నేడు రాష్ట్రంలో ఉద్యోగ వర్గాలకు ప్రభుత్వానికి ఎప్పుడూ లేనంతగా అగాధం ఏర్పడిందని, దానిని సరైన నాయకత్వం ద్వారా పూర్తిగా తొలగించి, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వానికి వాస్తవ రూపంలో తెలియజేయడం ద్వారా సమస్యలను అధిగమిస్తామని వారు తెలిపారు. ఈహెచ్ఎస్ పై రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు వైఖరి అవలంబించవద్దని, ఇది భవిష్యత్తు తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని, ప్రభుత్వం పట్ల ఉద్యోగుల వ్యతిరేకతను తారాస్థాయికి తీసుకుని పోతుందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి మెజారిటీ ఉద్యోగుల మనోభావాలను గౌరవించి ఈ హెచ్ ఎస్ చందా మినహించడాన్ని ఉపసంహరించుకోవాలని నేతలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.


# కౌకుంట్ల బ్యాంక్ కు సీలింగ్ ఫ్యాన్లు అందజేజేసిన నీలి ఉషన్న



**జూన్ 01,నగర నిజం:**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌకుంట్ల శాఖకు,కౌకుంట్ల మండలానికి చెందిన నీలి ఉషన్న,తండ్రి కీ:శే:నీలి పెద్దచంద్రన్న,రెండు సీలింగ్ ఫ్యాన్లను శాఖకు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజల సౌకర్యార్థం,సామాజిక బాధ్యతతో,గ్రామానికి చెందిన భజనపరుడు నీలి ఊషన్న గ్రామీణ బ్యాంకు కు రెండు ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు, సిబ్బంది, వేసవి వేడిని తట్టుకునేందుకుఈ ఫ్యాన్లను ఉపయోగపడతాయని తెలిపారు. వారి ఈ ఉదారమైన సహకారం బ్యాంకుకు విచ్చేసే ఖాతాదారుల సౌకర్యాన్ని మెరుగుపరచడంలో ఎంతోఉపయోగపడుతుందన్నారు. సమాజ సేవా దృక్పథంతో చేసిన ఈ దాతృత్వ కార్యక్రమాన్ని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, హృదయపూర్వకంగా అభినందిస్తూ,నీలి ఉషన్నకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం నీలి ఊషన్న సేవా భావాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తూ,ఆయనను ప్రసంశించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ క్రాంతి కుమార్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షన సేన (టిఆర్ఎస్)
# పార్టీలో చేరిన వాణి రెడ్డి

**హైద్రాబాద్ జూన్ 1;** బీసీ సంక్షేమ సంఘం ఓబీసీ మహిళా అధ్యక్షురాలు వాణి రెడ్డి నేడు తెలంగాణ రక్షన సేన (టిఆర్ఎస్) పార్టీలో చేరారు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వాణి రెడ్డికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాణిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అన్ని కులాలకు సమన్యాయం జరగడం జరగాలంటే అది కల్వకుంట్ల కవితతోనే సాధ్యమవుతుందన్నారు .టిఆర్ఎస్ పార్టీ పెట్టి పెట్టిన అణతి కాలంలోనే ప్రజాదరణ పొందిన కల్వకుంట్ల కవిత పార్టీ నేడు ప్రజల్లోకి దూసుకెళ్తుందని పేర్కొన్నారు. ఆమెపై రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆరాభిమానాలను తాను ముగ్ధరాల్ని ఆయి పార్టీలో చేరినట్లు వాణిరెడ్డి తెలిపారు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలను గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న ధీమాను వాణిరెడ్డి వ్యక్తం చేశారు.



# డబ్బుల్లేవ్..ఓపిక పట్టండి!



**● ఆదాయానికి, వ్యయానికి మధ్య నెలకు రూ.2,200 కోట్ల వరకు అంతరం**

**● కొత్త పథకాల అమలు సాధ్యం కావడం లేదు..పాతవి తీసేసే పరిస్థితి లేదు**

**హైదరాబాద్:** 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేదు. ప్రతి నెలా అవుతున్న ఖర్చులకు ఖజానాకు వచ్చే రాబడులు సరిపోవడం లేదు. అనివార్య ఖర్చులు పెరిగిపోతున్నాయి. అదనపు ఆదాయం వచ్చే మార్గాలు కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో కొత్త పథకాలను అమలు చేయలేకపోతున్నాం. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో భాగంగా సామాజిక పింఛన్లు పెంచేందుకు ఎంత ప్రయత్నించినా నిధులు సమకూరడం లేదు. మీమీ నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం డబ్బులు ఇప్పట్లో ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. కొన్నాళ్లు సర్దుకుపోవాల్సి ఉంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత యుద్ధ ప్రాతిపదికన క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను ముమ్మరం చేస్తాం..' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఆర్థిక పాఠాలు చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులకు వాస్తవ పరిస్థితులను తెలియజెప్పాలనే ఆలోచనతో ఉమ్మడి జిల్లాల వారీగా ఆయన ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. ఇప్పటివరకు ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాల ఎమ్మెల్యేలు, మంత్రులతో సమావేశమైన ఆయన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరిస్తూనే, ఆదాయం పెంచుకునే మార్గాల గురించి ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని కోరుతున్నట్టు సమాచారం.

### ప్రజలపై పన్నులు వేయకుండా నెట్టుకొస్తున్నాం..

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి గురించి భట్టి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరణ ఇస్తున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన రాబడులు, చేసిన అప్పులు, కాంగ్రెస్ హయాంలో ఆదాయ, వ్యయాలను సంవత్సరాల వారీగా తెలియజేస్తున్నారు. 'ప్రస్తుతం ప్రతి నెలా రూ.16--17 వేల కోట్ల వరకు ఆదాయం వస్తుంటే రూ.18--20వేల కోట్ల వరకు ఖర్చులవుతున్నాయి. ఆదాయం కంటే ప్రతి నెలా రూ.2,200 కోట్ల వరకు అధికంగా వ్యయమవుతోంది. ఈ పరిస్థితుల్లో కొత్త పథకాల అమలు అసాధ్యం. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై రూపాయి కూడా అదనంగా పన్ను వేయకుండా నెట్టుకొస్తున్నాం. జీఎస్టీ, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్లు, వాహనాలకు పన్నులు, కేంద్రం నుంచి వచ్చే నిధులు, ఇతర ఆదాయంతో సర్దుకుంటున్నాం. పాత పథకాలేవీ తీసేసే పరిస్థితి లేదు. సంక్షేమ పథకాల అమలుకు, ఉద్యోగుల జీతాలు, పింఛన్లకు ప్రతి నెలా నిధులిస్తున్నాం.

### పాత అప్పులే పీకల దాకా..

కొత్త అప్పులు తెచ్చినా పరిస్థితిలో మార్పు రావడం లేదు. పాత అప్పులే పీకల వరకు ఉన్న నేపథ్యంలో తెచ్చిన దాని కంటే ఎక్కువగా అప్పులు కట్టాల్సి వస్తోంది. వీటికి తోడు అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపులు, పరిపాలనా వ్యయం, విద్య, వైద్యం వంటి కీలక రంగాల నిర్వహణ కోసం కష్టపడాల్సి వస్తోంది. ఏరోజుకారోజు సర్దుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయి. ఈ ఏడాది మొత్తం ఇదే పరిస్థితి ఉంటుందని అంచనా వేస్తున్నాం. ఆర్థిక పరిస్థితిని దారిలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. మీమీ నియోజకవర్గాల్లో అభివృద్ధి నిధుల కోసం కొంచెం ఓపిక పట్టండి. పరిస్థితిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించండి..' అని భట్టి చెబుతున్నట్టు తెలిపింది.

### ఏం చేయొచ్చో చెప్పండి

ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఉన్న మార్గాల గురించి సలహాలు, సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యేలను డిప్యూటీ సీఎం కోరుతున్నారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న కరీంనగర్‌కు చెందిన ఓ ఎమ్మెల్యే 'సాక్షి'తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని తెలియజేయడం మంచిదే. మేం కూడా కొన్ని సలహాలిచ్చాం. పాత పథకాలేవీ తీసేయవద్దని చెబుతూనే కొంతమేరకు క్రమబద్ధీకరించాల్సిన ఆవశ్యకతను వివరించాం. రైతు భరోసాను కుదించాలని, పింఛన్లు ప్రతి యేటా కొంత పెంచాలని, ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా లాంటి పథకాలు ప్రజల్లో మంచి పేరు తెస్తాయని, అవసరమైతే నిరుపయోగమైన ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా ఆదాయ వనరులు పెంచుకునే అవకాశాలను పరిశీలించాలని సూచించాం. పార్టీ కార్యకర్తలు గతంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు ఇవ్వాలని అడిగాం. మా నియోజకవర్గాల్లోని రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన గురించి ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. రిజి?రస్టేషన్ల రేట్లు పెంచినా పర్వాలేదని చెప్పాం. ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాతే ఓట్ల కోసం వచ్చామనే భావన ప్రజల్లో కలిగించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించాం..' అని వెల్లడించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## సదరం-యూడీఐడీ శిబిరాలకు దరఖాస్తుల ఆహ్వానం

### జూన్ నెలలో మల్కాజిగిరి ఆసుపత్రిలో 10 ప్రత్యేక శిబిరాలు

**మేడ్చల్, జూన్ 1 (నగరం నిజం):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని దివ్యాంగుల కోసం సదరం-యూడీఐడీ ప్రత్యేక శిబిరాలను జూన్ నెలలో నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం పది శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. జూన్ 2 నుంచి జూన్ 29 వరకు వివిధ తేదీల్లో వినికిడి లోపం, శారీరక వైకల్యం, దృష్టి లోపం, మానసిక వికలాంగత్వం, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి సదరం ధ్రువపత్రాలు జారీ చేయనున్నారు. ఈ శిబిరాల ద్వారా మొత్తం 800 మందికి అవకాశం కల్పించారు. శిబిరాలకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా సదరం-యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేసుకుని, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటోలు, సంబంధిత వైద్య పత్రాలతో హాజరు కావాలని అధికారులు సూచించారు. శారీరక వైకల్యానికి సంబంధించిన అభ్యర్థులు ప్రభుత్వ ఆసుపత్రు ల వైద్య నివేదికలను సమర్పించాలి. మానసిక అనారోగ్యం, మానసిక వికలాంగత్వానికి సంబంధించిన వారు గుర్తింపు పొందిన ప్రత్యేక ఆసుపత్రుల నివేదికలను తీసుకురావాలి. వినికిడి మరియు దృష్టి లోపం కలిగిన వారు సంబంధిత నిపుణుల వైద్య నివేదికలను సమర్పించాలని సూచించారు. అభ్యర్థులందరూ తమకు కేటాయించిన తేదీల్లో ఉదయం 9 గంటలకల్లా మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వైద్య పరీక్షలకు హాజరు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కోరారు.

**శిబిరాల వివరాలు**

జూన్ 2 - వినికిడి లోపం - 50 మందికి
జూన్ 4 - శారీరక వైకల్యం, దృష్టి లోపం - 130 మందికి
జూన్ 6 - మానసిక వికలాంగత్వం, మానసిక అనారోగ్యం - 40 మందికి
జూన్ 9 - వినికిడి లోపం - 50 మందికి
జూన్ 11 - శారీరక వైకల్యం, దృష్టి లోపం - 130 మందికి
జూన్ 16 - వినికిడి లోపం - 50 మందికి
జూన్ 18 - శారీరక వైకల్యం, దృష్టి లోపం - 130 మందికి
జూన్ 20 - మానసిక వికలాంగత్వం, మానసిక అనారోగ్యం - 40 మందికి
జూన్ 23 - శారీరక వైకల్యం, దృష్టి లోపం - 130 మందికి
జూన్ 29 - వినికిడి లోపం - 50 మందికి

జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సదరం ధ్రువపత్రాలు, యూడీఐడీ కార్డులను పొందాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పిలుపునిచ్చింది.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం

- **ముకునూరు సర్పంచ్ సన్నాయిల శిల్పా ప్రేమాకర్**



**ఇబ్రహీంపట్నం, జూన్ 1 ( నగరనిజం ) :** ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రజల ఇంటింట సౌభాగ్యాన్ని అందిస్తుందని ముకునూరు గ్రామ సర్పంచ్ సన్నాయిల శిల్పా ప్రేమాకర్ స్పష్టం చేశారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ముకునూరు గ్రామంలో హుస్నానజ్మీన్, ఇస్మాయిల్ ఖాన్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి గ్రామ సర్పంచ్ సన్నాయిల శిల్ప ప్రేమాకర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలు మెచ్చి, ఆశీర్వదించిన ప్రజా ప్రభుత్వంలోనే ప్రజలందరూ సంతోషంగా ఉంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాటను అమలుచేస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు ఎల్లప్పుడూ సేవ చేసే నేతలకు, ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేసే వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ రానున్న ఎన్నికల్లో కూడ ఆశీర్వదించాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాలు తీర్చే వారినే ప్రజాప్రతినిధులు అంటారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామానికి పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాడమళ్ళ పావని, పంచాయతీ కార్యదర్శి ఎ.వీణా, వార్డు సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

- **ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**
- **జర్నలిస్టులను ప్రభుత్వ అధికారుల హెల్త్ స్కీంలో చేర్చాలి**
- **వర్కింగ్ జర్నలిస్టులందరికీ అన్యాయం చేస్తే సహించం**
- **ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలో ఫీజు రాయితీ కల్పించాలి**
- **టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య**
- **జిల్లా కమిటీ సమావేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఏకగ్రీవ తీర్మానం**



**ఇబ్రహీంపట్నం, జూన్ 1 ( నగరనిజం ) :** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీలో ఇండ్ల జాగలు ఇవ్వాలన్న అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచన మంచి పరిణామని, అదే క్రమంలో ఈ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలు కూడా సేకరించి ఫ్యూచర్ సిటీలో ఇండ్ల జాగాలు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ప్రభూత్వాన్ని కోరారు. సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని వీవీ బ్యాంకెట్‌హాలో నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, జిల్లా అధ్యక్షులు శేరిబాయి గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైల సైదులు, కోశాధికారి శ్రీనివాస్ చారి, నేషనల్ కమిటీ సభ్యులు దేవేందర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా బసవపున్నయ్య మాట్లాడు తూ... జర్నలిస్టుల అక్రిడిటేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఫీల్డ్ జర్నలిస్టుల విషయంలో ఎలాంటి కొర్రిలు పెట్టకుండా కార్డులు ఇచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారుల హెల్త్ స్కీం జాబితాలో జర్నలిస్టులను చేర్చాలన్నారు. ఇండ్ల జాగాల విషయంలో హైదరాబాద్ కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఫ్యూచర్ సిటీలో ఇచ్చేందుకు చేస్తున్న ఆలోచనలో భాగంగా ఈ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు జిల్లా జర్నలిస్టుల వివరాలు సేకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జరల్నిస్టుల పిల్లల ఫీజు రాయితీ విషయంలో ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ఖచ్చితంగా ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్సలో రాయితీ ఇచ్చేలా జిల్లా కలెక్టర్లు, డీఈవోలు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.వెంకటేశ్, మణికుమార్, రఘునంధన్ గౌడ్, సుధర్శన్ గౌడ్, శ్రీనివాస్, నర్సింహ్మా, రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యాదగిరి, జిల్లా ప్రచార కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ శివకుమార్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీశైలం, అంజి, నియోజకవర్గాల అధ్యక్ష?, కార్యదర్శులు యాదగిరి, రఘవేందర్ గౌడ్, రాజు, జైచందర్ , శంకర్, బుచ్చయ్య, జర్నలిస్టులు మల్లేష్, యాకుబ్ పాష, పంది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడాలి.





- **పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని**
- **ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని యువత అలవాటు చేసుకోవాలి**
- **మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ బ్యూరో :నగర నిజం ,01 జూన్ 2026**ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం (31 మే 2026) సందర్భంగా జిల్లాలో పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్య, విద్య, రవాణా, పోలీస్, అధికారులు తో కలెక్టర్ ప్రతి మాసింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని, క్యాన్సర్, గుండె జబ్బులు, పక్షవాతం, ఊపిరితిత్తుల వ్యాధులు, నోటి సంబంధిత వ్యాధులు మరియు అకాల మరణాలకు ప్రధాన కారణమవుతుందని తెలిపారు. అలాగే, పొగ త్రాగని వ్యక్తులు కూడా పరోక్ష ధూమపానం (Second-hand Smoke) వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలలు కళాశాలల వద్ద పాన్ బడ్డీలు ఉంటాయని అక్కడ పొగాకు ఉత్పత్తులు లేకుండా పోలీస్ శాఖ విద్యాశాఖ సమన్వయంతో పగడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు.యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ఆరోగ్య శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు, చట్ట అమలు చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఎస్పీ ప్రసన్నకుమార్, నాన్-కమ్యూనికేబుల్ డిసీజ్ ప్రత్యేక అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, సీఎం ఓ రాజు, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, డిడబ్ల్యువో హేమ భార్గవి, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పార్కుల ఏర్పాటుతో ఆరోగ్యం

- **ఆహ్లాదం**
- **24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు..**
- **పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**నగర నిజం జూన్ 01** రామచంద్రాపురం అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలోని డివిజన్లలో 24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల అయ్యాయని.. ప్రతి పార్కుని ప్రజల కోసం ఆహ్లాదకరంగా తీర్చిది ద్దుతున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.సోమవారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఫేజ్ 2 కాలనీ పార్కు, హుడా కాలనీ పార్కు 2 కాలనీలలో ఒక కోటి 40 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్కుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జిఎం ఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లో నూతన పార్కుల ఏర్పాటు ద్వారా ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదానికి దోహదపడుతుందని తెలిపారు . పార్కులు పచ్చదనాన్ని పెంపొం దించడమే కాకుండా ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణంలో నడక, వ్యాయామం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. పార్కుల అభివృద్ధితో పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుతో పాటు ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు .ప్రజలు పార్కులను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచు కోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచ డంలో భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తహసిల్దార్ సరస్వతి, పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషన్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలిత సోమిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, డి ఈ కృష్ణవేణి, యు బి డి మేనేజర్ విక్రమ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## అమీన్‌పూర్ కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ రఘునందన్ రావు

**నగర నిజం జూన్ 01 సంగారెడ్డి జిల్లా,** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా లింగంపల్లి చౌరస్తా బీహెచ్‌ఈఎల్ ఎక్స్ రోడ్డు నుంచి అమీన్‌పూర్ వరకు స్టేట్ రోడ్డు వాగుపై నిర్మాణంలో ఉన్న బాక్స్ కల్వర్టు రహదారి పనులను సోమవారం ఎంపీ రఘునందన్ రావుతో కలిసి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డిపరిశీలించారు. క్షేత్రస్థాయి లో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎంపీ, నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో అమీన్‌పూర్ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు. స్థానికులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న రవాణా సమస్యకు శాశ్వత



పరిష్కారం చూపేందుకు ఈ రహదారి నిర్మాణాన్ని వేగవంతం చేశామని తెలిపారు. ఈ ప్రాజెక్టు సాఫీగా కొనసాగేందుకు సహకరించిన ప్రభుత్వ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.